26

# నాలుగు సంవత్సరాలు పౌలు ఖైదీగా ఉండడం

క్రీ.శ. 58-63 (అపొ. 21:27-28:31)

## I. యెరూషలేము వద్ద అతని చెరయందుంచడం.

**(అపొ. 21:27-23:30.)**

యెరూషలేములోను కైసరయలోను రాబోయే రెండు సంవత్సరాలలో జరుగబోయే సంభవాలు పౌలు ఉపన్యాసాల వరుసలో చేర్చవచ్చు.

**1. అల్లరిమూకకు తన ఉపన్యాసం.** – ఆ అల్లరిమూక పౌలును అప్పుడే చంపియుండేవారు; కాని, దేవాలయములోనుండి వారతని ఈడ్చుకొని వస్తూ ఉండగా, పటాలపు పై అధికారి శతాధిపతులతోను అనేకమంది సైనికులతోను వచ్చి అతని తప్పించారు. ఆ అల్లరి మూకతో మాట్లాడడానికి అనుమతిని పొంది, వారి సొంత భాషలో పౌలు వారితో మాట్లాడాడు. మెట్లమీద నిలిచి అతడిచ్చిన ఉపన్యాసం తను మార్పు చెందినదానికి అది రెండవ వివరణయైయుంది (అపొ. 9:1–18తో పోల్చి చూడు). యూదులతో మాట్లాడడంలో సహజమైనది – అతడు తన హెబ్రీ రక్తాన్ని, విద్యను, క్రైస్తవులకు విరుద్ధంగా తన గత వైరుధ్యాన్ని, దేనిని బట్టి అతడు ప్రభువైన యేసు శిష్యుడుగాను అపొస్తలుడుగాను మారిన దానిని అతడు నొక్కి చెప్పాడు. అన్యజనుల మధ్య తన పనిని గూర్చి మాట్లాడేవరకు వారు విన్నారు, అప్పుడు అధికారి అతన్ని కోటలోనికి తీసికొని వెళ్లాలి. తన రోమా పౌరత్వాన్ని గూర్చి తెలిపి యిక్కడ పౌలు కొరడా దెబ్బలను తప్పించుకున్నాడు.

**2. సన్‌హెడ్రిన్ ఎదుట అతని ఉపన్యాసం.** – మరు దినాన, పౌలుమీద మోపబడిన నేరాలను తెలిసికొనడానికిగాను, అధికారి అతనిని యూదుల సభ ఎదుటికి తెచ్చాడు. సభవారితో మాట్లాడడానికి పౌలు పూనుకొన్నాడు; అయితే తన ముఖం మీద కొట్టమని త్వరితగతిని ప్రధాన యాజకుడు ఆజ్ఞాపించునంతలో, తనకు సరియైన న్యాయం జరుగుతుందనే నిరీక్షణ పోయింది. పరిసయ్యుల యొక్క పునరుత్థాన సిద్ధాంతమందు తన్ను నాటుకున్నవాడై, సద్దూకయ్యులకు అది అంగీకారం కానిదైయున్నందున, పరిసయ్యులనే తన తెగనుండి కొంత అభిమానం అతడు పొందగలిగాడు. అప్పటికప్పుడే

సభలో భయంకరమైన తర్కం జరిగింది. తాను ముక్కలుగా తుంచి వేయబడకుండ కాపాడడానికి అధికారి అతన్ని తిరిగి కోటలోనికి తీసికొని వెళ్లాడు. మరుదినం అతన్ని చంపడానికి సాహసమైన కుట్ర జరుగుతున్నట్టు పౌలు మేనల్లుడు అధికారికి బయలుపరచగా, రాత్రివేళ మిలిటరీ సిబ్బంది రక్షణలో అధికారి పౌలును కైసరయకు తరలించాడు.

## II. కైసరయలో అతని చెరయందుంచడం.

## (అపొ. 23:31-26:32.)

**1. ఫేలిక్సు ఎదుట తన వాదం సరియని చెప్పుకొనడం.** – పౌలు శత్రువులకు ఆశాభంగం కలుగలేదు. గవర్నరు వద్దనుండి పౌలుకు శిక్షా దండన సంపాదించాలన్న ఉద్దేశంతో అయిదు దినాలైన తరువాత ప్రధాన యాజకుడు తెర్తుల్లు అను గొప్ప న్యాయవాదిని వెంటబెట్టుకొని సపరివారంగా కైసరయకు వచ్చాడు. తెర్తెల్లు తన కేసును ఫేలిక్సును ఉబ్బించడంలోను, పౌలుపై నింద మోపడంతోను ఆరంభించాడు. మగవాడి లక్షణముగల హుందాతో ద్రోహ చర్య అనే నేరాన్ని తిప్పి కొట్టాడు, పునరుత్థానాన్ని నమ్ముతానని అతడంగీకరించాడు. పౌలు నిర్దోషత్వం విషయంలో ఫేలిక్సు ఒప్పింపబడ్డాడు, అయితే యూదుల మనస్సు నొప్పించడానికి యిష్టపడక కేసును వాయిదా వేశాడు.

**2. ఫేలిక్సు ఎదుట అతని ప్రసంగాలు.** – ఎమిస రాజైన అజిజ భార్యయైన ద్రుసిల్లను ఫేలిక్సు వివాహం చేసికున్నాడు. ఆమె హేరోదు అగ్రిప్ప I కుమార్తె. ఇంకా అసలైన హేరోదు ఆమె కుతూహలాన్ని సంతృప్తిపరచడానికి, వారి యెదుట ప్రసంగించడానికి ఫేలిక్సు పౌలును పిలిపించేవాడు. తన జీవితం ఆపదలో ఉన్నప్పటికిని, ఫేలిక్సు మనస్సాక్షి మీద వెలుగు ప్రసరించాడు. అలాగున దోషులైన ఆ జంటముందు ఆశానిగ్రహమును గూర్చియు, నీతిని గూర్చియు, రాబోవు తీర్పును గూర్చియు, ఫేలిక్సు తన ఖైదీ ఎదుట వణకేలా పౌలు మాట్లాడేవాడు. అప్పటికి అతని పంపివేసి, తరచుగా తన వద్దకు అతని పిలిపించుతూ ఉండేవాడు; సువార్తను వింటానికి కాదు సుమీ, పౌలును విడిపించడానికి లంచం దొరుకుతుందేమోయని.

**3. ఫేస్తు ఎదుట తన వాదం సరియని చెప్పుకొనడం.** – రెండు సంవత్సరాల తరువాత తాను చేసిన తప్పులకు సంజాయిషీ చెప్పుకొనడానికి గాను ఫేలిక్సు రోముకు పిలువబడినప్పుడు, పౌలును ఖైదిగానే విడిచి అతడు వెళ్లిపోతాడు. ఫేస్తు అతని స్థానంలోనికి వస్తాడు. యూదులు పౌలుపై తిరిగి ఫిర్యాదు చేయనారంభించారు, అతన్ని యెరూషలేము తోడుకొని రావలసిందిగా కోరారు. అలా వెళ్లడం సింహపు నోటిలోనికి వెళ్లడమేనని అతడు బాగుగా ఎరిగినవాడై “నేను కైసరు ఎదుట చెప్పుకొందు”నని (అపొ. 25:11) సాహసించాడు.

“కైసరు వద్దకే నీవు వెళ్లుదువు” అని ఫేస్తు బదులిచ్చాడు (అపొ. 25:12).

రెండు సంవత్సరాలకు ముందు, కొరింథులో ఉన్నప్పుడు, యింకా విస్తృతంగా సువార్త ప్రకటించాలని పౌలు సంకల్పించుకొనియున్నాడు. మొదట రోము వెళ్లి అక్కడ

నుండి స్పెయిన్‌కు వెళ్లాలనేది అతని ప్లాను (రోమా 15:23, 24). మరోసారి మానవ దుష్టత్వము దేవుని సంకల్పంతో సహకరిస్తుంది. తాను ఎదురు చూచిన రూపంలో కాకపోయినా, పౌలు మాత్రం రోముకు వెళ్లనైయున్నాడు.

**4. అగ్రిప్ప యెదుట అతని ఉపన్యాసం.** – పౌలు కేసు ఫేస్తును మతి చలింపజేసింది. తన ఖైదీమీద నిశ్చితమైన నేరాన్ని సిద్ధపరచి గాని అతడు కైసరు యొద్దకు అతని పంప వీలుండదు. యూదులు మోపే నేరం తమ ఆచార వ్యవహారాలకు సంబంధించింది, వాటితో అతనికి పరిచయం లేదు. ఈలాటి సమయంలో క్రొత్తగా వచ్చిన గవర్నరును అభినందించడానికి హేరోదు అగ్రిప్ప II కైసరయకు వచ్చాడు. తన సహోదరియైన ద్రుసిల్ల ఎంత అందమైనది, తెలివిగలది, దుష్ప్రవర్తన గలదైయుందో అలాటిదే బర్నీకే. అలాటి బర్నీకే అనే తన సొంత చెల్లితో ఈ అగ్రిప్ప జీవిస్తున్నాడు. యూదుడుగా, అగ్రిప్ప ఆ కేసు మీద శ్రద్ధ చూపి దానిని వినగోరాడు గనుక పౌలు అతని ఎదుట మాట్లాడడానికి పిలువబడ్డాడు. అంతకు ముందు అతడు అలాటి శ్రోతల ఎదుట ఎన్నడూ ప్రసంగించలేదు: ఒకడు రోమా గవర్నరు; యిద్దరు కట్ల పాములవంటి హేరోదులు, అగ్రిప్ప, అతని చెల్లియే భార్యయైన బర్నీకే; వారితో చేరియున్న ప్రముఖులైన సివిల్ మరియు రోమన్ రాజధాని నగరుకు చెందిన మిలిటరి ఆఫీసర్లు. క్రైస్తవులను తాను హింస పెట్టిన కథను అతడు తిరిగి చెప్పి, తన మార్పుకు నడిపించిన వాస్తవాలను దానితో అతడు ముడివేశాడు. యూదుడైన అగ్రిప్ప మీద అతడు నిగా పెట్టాడు. అతని ప్రధాన ఉద్దేశం – సువార్త అనేది దేవునినుండి వచ్చింది, అది యూదుల లేఖనాలను నెరవేర్చుతుంది. అన్యుడైన ఫేస్తు, పౌలును మొండిగా ఆటంకపరచుతూ, అతనికి వెర్రి పట్టినదని అన్నాడు. నాజూకుగల అగ్రిప్పయైతే పౌలు తనను క్రైస్తవునిగా చేయ జూస్తున్నట్టు రిమార్కు చేశాడు. మర్యాదగల పౌలు రమ్యమైన కోర్కెతో ముగింపు చేశాడు. కిరీటాలు, రాజ వస్త్రాలు, ఆడంబరాలు అతనికి అల్పంగా ఉన్నాయి; బంధింపబడిన తన చేతులను చూపి, "ఈ బంధకాలు తప్ప" (అపొ. 26:29) అగ్రిప్ప మాత్రమే కాదు, అక్కడ నిలిచియున్న వారందరు తనవలె ఉండాలని అతడు తన కోర్కెను వ్యక్తపరచాడు. లోక సంబంధులైన ఆ చల్లని మనుష్యులు సువార్త యొక్క శక్తిని ప్రతిఘటించగలరు కాని, అతని వీరత్వము, నిర్దోషత్వాన్నిబట్టి పౌలును గౌరవించకుండ ఉండలేకపోయారు. "ఈ మనుష్యుడు కైసరు ఎదుట చెప్పుకొందునని అనని యెడల ఇతని విడుదల చేయవచ్చును" (అపొ. 26:32) అనేది వారి తుది నిర్ణయమైయుంది.

## III. రోముకు సముద్ర యానం. (అపొ. 27:1-28:15.)

**1. ఓడ, మరియు బృందము.** – క్రీ.శ 60 వేసవి చివరి భాగంలో కైసరయనుండి పౌలు అద్ర ముత్తియ పట్టణపు ఓడ ఎక్కి బయలుదేరాడు. పరీక్షింపబడిన యిద్దరు స్నేహితులు తన్ను వెంబడించారు. రెండు సంవత్సరాలకు ముందు లూకా ఫిలిప్పీని విడిచినది మొదలుకొని పౌలుతో గాని, పౌలుకు సమీపంగా గాని ఉంటూ వచ్చాడు. పౌలు కైసరయలో ఖైదీగా ఉన్న దినాల్లో లూకా తన సువార్త రచనను వ్రాసియుండవచ్చు.

అరిస్తార్కు కూడా పౌలు తోటి ఖైదీగానే ఉన్నాడు (అపొ. 19:29; 20:4; 27:2; కొలస్సీ 4:10), అయితే ఏ నేరం మీదనో చెప్పబడలేదు. ఆ బృందంలో యితర ఖైదీలు కూడా ఉన్నారు. వారందరు యూలీ అనే శతాధిపతి స్వాధీనంలో ఉన్నారు.

**2. మూరకు చేరుకొనడం.** – ఫొనీసియా సముద్ర తీరాన ఓడ నడిచి సీదోనుకు వచ్చినప్పుడు శతాధిపతి పౌలు మీద దయగా ఉండి తన స్నేహితుల యొద్దకు వెళ్లి పరామరిక పొందుటకు అతనికి సెలవిచ్చాడు. అక్కడనుండి బయలుదేరిన తరువాత ఎదురుగాలి కొట్టుతున్నందున, కుప్ర చాటున ఓడ నడిపించబడింది. చిన్న ఆసియా తీరానికి నైఋతి దిశన, మూర వద్ద రోముకు వెళ్లే అలెగ్జాంద్రియ పట్టణపు ఓడను కనుగొని, రాజధాని నగరానికి వెళ్లడానికి మరొక ఓడలో జనులను ఎక్కించారు.

**3. గొప్ప తుఫాను.** – క్నీదువరకు ఎదురుగా వీస్తున్న గాలులను తట్టుకొంటూ నెమ్మదిగా తీర ప్రాంతాన ఓడ కొనసాగింది. చాలా కష్టపడి దాన్ని దాటి, మంచిరేవులు అనే ఒక స్థలానికి చేరుకున్నారు. రుతువులు ఆలస్యమైనందున తమ ప్రయాణాన్ని ఆలస్యం చేయుమని పౌలు సలహా యిచ్చాడు, కాని ఓడ నావికుని ఆలోచననుసరించి, ఓడను ముందుకు నడిపించారు. కేవలం తుఫానులో చిక్కుబడడానికిని, పద్నాలుగు రోజులు చాలా నిస్సహాయ స్థితిలో వారు నడిపింపబడ్డారు. పౌలు తప్ప అందరు ఆశలు కోల్పోయారు. ఆ రాత్రి దర్శనంలో ఓడ బ్రద్దలౌతుందని, వారి బృందమంతయు తప్పించబడుతుందని దేవుడు అతనికి అభయమిచ్చాడు. మెలితేయను ద్వీపము వద్ద యిలా జరిగింది. అందులో ఉన్న రెండు వందల డెబ్బై ఆరుగురు ఒడ్డుకు ఈదుకొంటు వెళ్లలేక ఓడ ముక్కలమీద ఒడ్డుకు చేరారు.

**4. మెలితేవద్ద శీతాకాలము.** – చలితోనున్న ఓడ ప్రయాణికులకు ఆ ద్వీపవాసులు అసాధారణమైన దయను చూపి వారి కొరకు చలిమంట వేశారు. ఓడలో ఉన్నప్పుడు ఎవని ప్రభావము ఖైదీగా గుర్తింపు పొందిందో, ఆ పౌలు నేలమీద కూడా ప్రయోజన కారిగా ఉండగోరాడు. ఆ మంటకు కట్టెలు ఏరే వాడికంటే అధికుడై యుండలేదు. పొప్లియనే ఆ ద్వీపంలో ముఖ్యుడైన వాని తండ్రిని, తన యొద్దకు తెచ్చిన అనేకమంది రోగులను అతడు స్వస్థపరిచాడు. వసంత కాలము పౌలు యొక్క బృందము వెళ్లిపోయే సమయంలో ఆ ద్వీపవాసులు ఓడను వారికి కావలసిన వస్తువులతో నింపారు.

**5. సముద్ర యానము ముగింపు.** – శీతాకాలము అక్కడ తలదాచుకొన్న మరియొక అలెగ్జాంద్రియ పట్టణపు ఓడనెక్కి సురకూసై, రేగియులను తాకుకొంటు పొతియొలీలో, నేపుల్స్ ఖాతంలో చివరిగా లంగరును దింపారు. అలెగ్జాంద్రియా వ్యాపారపు ఓడలకు పొతియొలీ పశ్చిమ దిశలో చివరి భాగమైయుంది, మరియొకటి టైబెర్ నోటి వద్దనున్న ఓస్టియా అనేది. ఇక్కడ పౌలు శిష్యులను కనుగొన్నాడు. అక్కడనుండి "రహదారులకు రాణి"యైన, అప్పీయా మార్గాన రోముకు వెళ్లిరి. సహోదరులు విని అప్పీయా సంతపేట వరకును త్రిసత్రములవరకును పౌలును ఎదుర్కొనడానికి వచ్చారు. పౌలు ఖైదీయైయున్నా, విజయవంతమైన ఊరేగింపుతో అతడు రోములో ప్రవేశించాడు.

## IV. రోములో రెండు సంవత్సరాలు ఖైదు. (అపో. 28:16-31.)

**1. యూదులతో పౌలు యొక్క యింటర్‌వ్యూ.** – పౌలు అన్యజనులకు అపొస్తలుడని పిలువబడ్డాడు. అయినా, మార్పు లేకుండ తన తొలి సందేశము యూదులైన తన సహోదరులకే. అందునుబట్టి అతడు ముఖ్య పదవి నాక్రమించు యూదులకొరకు కపురుపెట్టాడు. యూదులు ఆ పట్టణంలో వేలకొలదిగా ఉండవచ్చు. రెండవ మీటింగులో, ఉదయంనుండి రాత్రివరకు, దేవుని రాజ్య విషయాలను వారికి తెలుపుతూ వచ్చాడు. దానికి ప్రతిఫలంగా, యితర చోట్ల జరిగినట్టే కొందరు నమ్మారు, ఎక్కువమంది క్రీస్తును నిరాకరించారు; వేరే స్థలాల్లో చేసినట్టే, పౌలు అన్యజనులతట్టు తిరిగాడు.

**2. రోమునుండి పౌలు పత్రికలు.** – తొలి రోమా చెర కాలంలో, పౌలు కనీసం నాల్గు పత్రికలను వ్రాశాడు, అవేవంటే:

**ఎ. ఎఫెసీ, కొలస్సీ, ఫిలేమోను.** – దీనికి రుజువేమంటే (1) ఎఫెసీ, కొలస్సీ అనేవి తుకికుచే కొనిపోబడ్డాయి (ఎఫెసీ. 6:21, 22; కొలస్సీ. 4:7, 8). (2) ఫిలేమోను ఒనేసిముచే కొనిపోబడింది (ఫిలే. 10–12). (3) ఇద్దరు కలిసి పయనించారు (కొలస్సీ. 4:7–9). (4) పౌలు ఖైదీగా ఉన్నాడు (ఎఫెసీ. 3:1). (5) అతని దీర్ఘకాలపు చెరసాలలు కైసరయ, రోములే. అప్పుడు అతడు రోముకు వెళ్లుతున్నాడు; ఇప్పుడు ఫిలేమోనును దర్శించడానికి విడిపింపబడతాడనే నిరీక్షణను వ్యక్తపరచుతున్నాడు (ఫిలే. 22).

**బి. ఫిలిప్పీయులకు.** – ప్రేతోరియములోని సేనను గూర్చి అతడు మాట్లాడినది – తాను రోమునుండి వ్రాస్తున్నట్టు సూచిస్తోంది (1:13).

**సి. హెబ్రీయులకు వ్రాసిన పత్రిక.** – ఈ పత్రిక ఎవరిచేత వ్రాయబడింది అనేది సందేహంగా ఉంది. అది పౌలువలన జరిగియుంటే, ఈ కాలంలో అది వ్రాయబడి యుండవచ్చు.

**3. రోములో పౌలు యొక్క సువార్త ప్రయాస.** – రోములో చెరసాల గదిలో పౌలు పెట్టబడలేదు. అతడు తన సొంత అద్దె యింటనే ఉండి, తన యొద్దకు వస్తున్న వారిని సన్మానిస్తూ ఉన్నాడు. అయినా, రాత్రింబగళ్లు ఒక సైనికునితో సంకెళ్లు వేయబడి యుంటాడు. ఆత్మల కొరకు క్రీస్తువంటి అక్కర సంకెళ్లు తగ్గించలేకపోయాయి. ఫలవంతమైన ప్రయాసలను గూర్చి ఈ కాలమందు వ్రాయబడిన పత్రికలలో కన్పిస్తాయి. తనకు సంభవించినవి సువార్త మరి ఎక్కువగా ప్రబలమగుటకే సమకూడెనని (ఫిలిప్పీ. 1:12); కైసరు యింటివారిలో పరిశుద్ధులున్నారని (ఫిలిప్పీ. 4:22), ప్రేతోర్యమనే సేనలోని వారిలో ఉన్నవారు (ఫిలిప్పీ. 1:13), ఎక్కువమంది తనతో సంకెళ్లు వేయబడినవారై ఉంటారు. తన చుట్టు పోగయ్యే అనుకూలమైన భక్తిగల జత పనివారివలన కూడా అనేక రెట్లు పని వృద్ధి పొందగలుగునట్లు మనం క్షణిక దర్శనం చేయవచ్చు. వారిలో తిమోతి, లూకా, అరిస్తార్కు, ఎపఫ్రా, "గతంలో పనికి వెళ్లని" మార్కు సహా ఉన్నారు (అపో. 15:38). లూకా యొక్క కథ తటాలున విడిచిపెట్టబడుతుంది – పౌలు సువార్తను స్థిరమైన, విశాలమైన పునాదులపై ప్రపంచంలోని అతి గొప్ప రాజధాని నగరంలో నాటుతున్నట్టు విడిచి పెట్టబడ్డాడు, అక్కడనుండి సామ్రాజ్యం మారుమూలలకు పోయేలా అది ప్రకాశింపవచ్చు.